కథ

# అమ్మ మనసు

అర్ధరాత్రి ఒంటిగంట కావస్తున్నా సరోజనికి ఏమాత్రం రెప్పలు కూడా బరువెక్కడం లేదు.

నిద్రపోదామని బలవంతాన కళ్ళు మూస్కుంటే మూసిన ఆ కళ్ళ ముందు–సాయంత్రం ఫ్లైట్ ఎక్కుతూ చేయి ఊపుతున్న కొడుకులే కన్పిస్తున్నారు!

ఆ దృశ్యం గుర్తుకి రాగానే కళ్ళు కన్నీటి చెరువులే ప్రు తున్నాయి! మనస్సు నిండా కొండంత దుఃఖం గూడు ట్టు కుని ఉంది. ఉండి ఉండి అది ఉబికి బయటకు రావడ కి ప్రయత్నిస్తోంది.

కానీ తను దుఃఖిస్తుంటే పక్కనే ఉన్న భర్తకి మెల వ వచ్చి ఎక్కడ కంగారుపడతాడో అని బలవంతాన దుఃఖ న్ని అణుచుకుంటోందామె.

కన్నీళ్ళు ధారాపాతంగా కారుతుంటే పెదవులు బిగ ట్టి కళ్ళు మూసుకుంది.

హాల్లో గడియారం ఠంగున ఒక గంట కొట్టింది. ఆ న్దా నికి కళ్ళు తెరిచిన రఘుపతి సీలింగ్‌వైపు చూస్తూ ఆ చి స్తున్న భార్యని చూసి విస్మయం చెందాడు.

''సరూ! నువ్వింకా నిద్ర పోలేదా? నిద్ర రావడం లేదా? ఒంట్లో బాగానే ఉందా?'' అనునయం, ఆత్రుత రెండూ కలిపి అడిగాడు.

అంతే...అంతవరకూ ఉగ్గబట్టుకొన్న దుఃఖం కట్టలు తెంచుకుంది. గభాల్న దిండులో తలదాచుకుని వెక్కి వెక్కి ఏడవసాగిందామె.

రఘుపతికి నిద్రమత్తంతా వదిలిపోగా–లేచి కూర్చుని భార్య తలమీద చేయి వేసి నిమిరాడు ఓదార్పుగా.

ఆమె రోదనకి కారణం ఆయనకి తెలుసు. అందుకే ఏమీ ప్రశ్నించలేదు. కళ్ళు చెమరుస్తుండగా మౌనంగా ఉండిపోయాడు.

''ఊరుకో సరోజా! పసిదానిలా అలా ఏడిస్తే ఎలా''

''నేనీ బాధ భరించలేనండీ! పిల్లల్ని వదిలేసి వాళ్ళ జ్ఞాపకాల్తో బ్రతకలేను..'' వెక్కుతూనే అంది సరోజని.

''మీకు తెలియదు. రోజంతా నేనెంత ఒంటరితనం అనుభవిస్తున్నానో మీకు అర్థం కాదు. ఏవైపు వెళ్ళి ఏ వస్తువు చూసినా వాళ్ళ జ్ఞాపకమే వస్తుంది. ఆ జ్ఞాపకాలెంత బాధ పెడతాయో మీకు అసలు తెలుసా? ఇదిగో ఈ మంచం–వారం రోజుల పసిగుడ్డుని తీసుకు వచ్చి పడుకోబెట్టాను. తర్వాత వాళ్ళు బోర్లాపడింది ఈ మంచం మీదే– కూర్చోవడం నేర్చుకొన్నది–లేచి నించుని మొదటిసారిగా ఒక అడుగు వేసింది ఈ మంచం మీదనే– తర్వాత వాడి స్కూల్ కబుర్లు చెప్తూ నిద్రబోయేది ఈ మంచం మీదనే–ఈ మంచం చూస్తుంటే వాళ్ళిద్దరూ ఇంకా ఈ మంచం మీద ఆడుకుంటున్నట్లే ఉంటుంది.

ఎన్ని జ్ఞాపకాలో–ఉదయాన్నే లేచి స్కూల్ టైమవుతుంటే హడావుడిగా ఇద్దర్నీ తయారు చేయడం–టిఫిన్ బాక్స్‌లు సర్దడం–అఖరి నిముషంలో 'అమ్మా!' షర్టు బటన్ ఊడిపోయిందంటే వాడి వీపు మీద ఒక్కటేసి హడావిడిగా బటన్ కుట్టడం...

ఇంకా వాళ్ళు అన్నం సరిగా తినకపోతే వర్రీ అయిపోతూ వీళ్ళు ఎప్పుడు పెద్దవాళ్ళవుతారా అని ఎదురు చూసింది. ఇందుకేనా? ఈ ఒంటరితనం భరించడం కోసమేనా?'' కళ్ళనీళ్ళతో భార్య అడుగుతుంటే లాలనగా ఆమె వెన్ను నిమిరి ఆమెను లేపి హాల్లోకి తెచ్చాడు రఘుపతి.

ఇద్దరూ సోఫాలో కూర్చున్నారు. కళ్ళు గట్టిగా వత్తుకుని తనని తాను కంట్రోల్ చేసుకోవడానికి ప్రయత్నించింది సరోజిని.

''ఇంత ఇంట్లో నేనొక్కదాన్ని తిరుగాడుతుంటే వాళ్ళ జ్ఞాపకాలు నన్నెంతలా వేధిస్తున్నాయో చెప్పలేను. అసలు వాళ్ళని ప్రోత్సహించి ఆ స్టేట్స్‌కి పంపించింది మీరు...అలా వాళ్ళని పంపే ముందు నా గురించి–నా తల్లి మనస్సు గురించి ఒక్క క్షణమైనా ఆలోచించారా?

నిన్నగాక మొన్నటి వరకూ వంటింట్లో నా కొంగు పట్టుకుని తిరుగుతున్నట్లే ఉన్నారు– అప్పుడే వాళ్ళ చదువులు, పెళ్ళిళ్ళు అయిపోయి దేశాంతరాలు వెళ్ళిపోయారు. మన గురించి కాస్తయినా ఆలోచన లేకపోయింది వాళ్ళకి...వీళ్ళ కోసం ఎన్ని సరదాలు చంపుకున్నాం–సినిమాలు షికార్లు అన్నీ మానుకున్నాం. మన పుట్టిన రోజులు, మన లైఫ్ మరిచిపోయి వాళ్ళ కోసం అన్నీ అమర్చాము. మన శక్తికొద్దీ వాళ్ళు అడిగినవన్నీ ఇచ్చాము. శారీరకంగా నేను, ఆర్థికంగా మీరు–ఇద్దరం అలిసిపోయాం–వాళ్ళు పెద్దవాళ్ళు అయ్యేసరికి. కానీ ఈరోజు మనకి మిగిలిందేమిటి? ఒంటరితనం–వార్ధక్యం!

వాళ్ళు కుప్పలకొద్దీ డబ్బు సంపాదించి మనలని ముంచెత్తక్కర్లేదు. కానీ కంటికి రెప్పల్లా చూస్కుంటూ పెంచినందుకు కనీసం కళ్ళ ముందు తిరుగాడితే ఎంత బాగుండేది! ఆ ఆలోచనకు కూడా చోటివ్వకుండా రెక్కలు వచ్చీరాగానే ఇద్దరూ వెళ్ళిపోయారు. నాకర్థంకాక అడుగుతాను–తల్లి ప్రేమను మించినది వాళ్ళకి అక్కడ ఏం దొరుకుతుందని అంతలా అర్రులు చాస్తూ వెళ్ళిపోయారు?''

''డబ్బు సరోజా! డబ్బు..వాళ్ళ లైఫ్‌లో పైకెదగాలి అంటే ఈ వయస్సులో వాళ్ళకి డబ్బు కావాలి–''

''అంటే? ఇంక వాళ్ళకి నా అవసరం లేదా? నా మమత, మమకారం..లాలన, నా గారాబం అన్నీ వాళ్ళకి పనికిరానివేనా?''

''అలా అని కాదు సరోజా! మన పిల్లల జీవితాలు బాగుండాలని మనమెలా కోరుకుంటామో–అలాగే వాళ్ళూ వాళ్ళ పిల్లల గురించి ఆలోచిస్తారుగా..మరి వాళ్ళకి మంచి లైఫ్ స్టైల్ ఇవ్వాలంటే డబ్బు కావాలి. అది వాళ్ళకి సరిపోయినంత ఇక్కడ దొరకదు. అలాంటప్పుడు వాళ్ళు బయటికి వెళ్ళడం తప్పనిసరి కదా!''

''అదంతా ఏమోగానీ మొన్న మొన్నటి వరకూ ఇద్దరు పిల్లల పెంపకంలో ఊపిరి సలపనంత బిజీగా ఉండే నేను ఇప్పుడీ తీరుబాటుని భరించలేకపోతున్నానండీ! పైగా వాళ్ళు వెళ్ళిపోయిన దూరాన్ని తలుచుకుంటే నాకు గుండె చెరువైపోతోంది...''

''నాలుగు రాళ్ళు సంపాదించుకోవడానికి ఉన్న దేశాన్ని కన్నవాళ్ళని వదిలేసి అంతేసి దూరాలు వెళ్ళిపోతారు వాళ్ళు...ఇప్పుడు హఠాత్తుగా ఏ రాత్రో నా ప్రాణం మీదకి వస్తే కనిపెంచిన వాళ్ళని కడసారిగా చూడాలన్న కోరిక కూడా తీరదు కదండీ! ఆ కోరిక తోటే నేను చచ్చిపోవాలి కదూ! మమతల వెల్లువలో వాళ్ళని ముంచెత్తి పెంచినందుకు ఇదా ప్రతిఫలం?'' మళ్ళీ దుఃఖం ముంచుకొచ్చిందామెకు.

భార్య వేసిన ప్రశ్న సూటిగా గుండెల్లోకి దిగింది రఘుపతికి! ఏమని సమాధానం చెప్పగలడు?

నిజమే..పొట్టచేత పట్టుకుని నాలుగు డబ్బులు సంపాదించుకోవాలని వెళ్ళే వాళ్ళకి–తమ కన్నవాళ్ళు అవసాన దశలో ఉన్నా రావాలంటే ఆ డబ్బే అడ్డం అవుతుంది. ఎంతమంది వేలకివేలు ఖర్చు పెట్టుకుని ఆ టైమ్‌కి రాగలుగుతున్నారు?

''కన్నతల్లి సెంటిమెంట్స్ చాలా ఎక్కువగా దెబ్బ తినేది ఎప్పుడో తెలుసా? పిల్లలకి ఇక తన అవసరం లేదని తెలిసినప్పుడు...''

తను పాలు పోస్తే తప్ప తాగలేని వయస్సు నుంచీ వాళ్ళని పెంచుతూ వాళ్ళ అవసరాలు అర్థం చేస్కుని–వాటిని తీరుస్తూ వచ్చిన తల్లికి హఠాత్తుగా ఒకరోజు ఇక వాళ్ళు తన మీద ఆధారపడరని–తన అవసరం వాళ్ళకి లేదని తెలుసుకుని ఎంతో క్షోభ పడుతుంది. ఆ పరిణామం సహజమే కావచ్చు. కానీ అది ఆ తల్లిని బాధపెడుతుంది. ఇప్పుడు నేను పడే బాధ కూడా అదే...ఏమండీ! డబ్బు జీవితంలో ముఖ్యమే కావచ్చు. కానీ అనుబంధాల కంటేనా? కాసుల ముందు కన్నతల్లి మమకారం కూడా తీసిపోయిందా?

అసలు పిల్లలకి పెద్దవాళ్ళ పట్ల ఏమైనా బాధ్యత ఉంటోందా? వాళ్ళని ఒంటరి పక్షుల్లా వదిలేసి సముద్రాలు దాటి వెళ్ళిపోతారు. వీళ్ళ మంచీ చెడ్డా ఏమీ అక్కర్లేదు. మానసికంగా ఎలా ఉన్నారో శారీరకంగా ఎలా ఉన్నారో ఏమీ అక్కర్లేదు. మహా అయితే అక్కడ్నుంచి నాలుగు డబ్బులు పారేస్తారు. చిన్నప్పుడు వాళ్ళకి ఆకలేసినప్పుడు వాళ్ళకి అన్నం పెట్టకుండా నేను వాళ్ళ ముందు ఓ పది రూపాయలు పడేస్తే? వాళ్ళు పెరిగి ఇంత వాళ్ళయ్యేవారా?'' ఉక్రోషంగా అడిగింది.

అనునయంగా ఆవిడ చేతిని తన చేతిలోకి తీసుకున్నాడు రఘుపతి.

''మనం వాళ్ళని కన్నాము కనుక వాళ్ళని పెంచే బాధ్యత మనది సరోజా! దానికి మనం ప్రతిఫలం ఆశించకూడదు. ఆ.....వయస్సుడిగిన తల్లీతండ్రీ కోరుకునేది డబ్బు కాదు–తమ పిల్లల సమక్షం అని మన వయస్సు వచ్చేసరికి వాళ్ళకీ అర్థం అవుతుంది.''

''కానీ ఏం లాభం? అప్పుడు వాళ్ళను కన్న వ మ్మా ఉండము-వాళ్లు కన్న వాళ్ళ పిల్లలూ వాళ్ళ గ్గర ఉండరు..'' నిర్లిప్తంగా అంది సరోజిని.

మర్నో రెండు రోజుల తర్వాత మధ్యాహ్నం పడ విలో కూర్చుని పిల్లల చిన్నప్పటి ఆల్బమ్‌లు చూసుకుం ంది సరోజిని.

కాలింగ్‌బెల్ శబ్దం వినగానే లేచి వెళ్ళి తలుపు తీ ంది.

''ఫ్లాట్ నంబర్ వన్ ట్వెంటీ సిక్స్..రఘుపతి..''

అవునన్నట్లు తల ఊపింది.

''మీ మెటీరియల్ వచ్చిందమ్మా! లోపల హాల్లో ట్టించమంటారా?'' అనడిగాడా వ్యక్తి.



''మెటీరియలా? ఏ మెటీరియల్?'' అని ఆమె అంటూ ఉండగానే చిన్న ఆటోలో ఒక అరడజను ప్లాస్టిక్ కుర్చీలు, రెండు ఉయ్యాలలు, ఒక అరడజను డు చక్రాల సైకిళ్ళు, ఒక కార్టన్ నిండా బొమ్మలు తీ చ్చి లోపల పెట్టాడు.

సరోజినికేం అర్థం కాలేదు. ''ఇవన్నీ ఏమిటి ఇవి మాకేనా? లేక మీరేమైనా పొరపాటు పడుతున్నారా?'

''మీకేనమ్మా! ఈ డోర్ నెంబర్ చెప్పారు..ఇదిగ మ్మా బిల్లు..'' అంటూ బిల్లు ఆమెకి అందించి అతను ళ్ళిపోయాడు.

ఆమె అయోమయంగా వాటివైపు చూస్తూ ఉ డగా లోపలికి వచ్చాడు రఘుపతి. అతడి చేతిలో పేపర్ ట్టిన బోర్డు ఏదో ఉంది.

''హాయ్ సరూ! మెటీరియల్ వచ్చేసిందన్నమా .వెరీ గుడ్..''

''ఏమిటండీ! ఈ బొమ్మలేమిటి? ఈ ఉయ్యాలలేమిటి?''

''నీకోసమే..''

''ఏమిటీ?''

''ఈ బోర్డ్ చూస్తే నీకే అర్థం అవుతుంది'' ఆమెకు అందించాడు.

పేపర్ విప్పి బోర్డ్ బయటికి తీసింది సరోజిని.

నల్లని రేకు బోర్డు మీద 'సరోజినీ శిశువిహార్' అని తెల్లటి అక్షరాలతో పెయింట్ చేయబడి ఉంది.

విస్మయంగా చూసిందామె.

''సరూ! నీకు కావలసినంత ఖాళీ టైముంది. మనసులో పిల్లల పట్ల మాసిపోని మమకారం ఉంది. ఆ మమకారాన్ని ఎక్కడో దూరాన ఉన్న నీ పిల్లలకే పరిమితం చేయక ఇంకా కొంతమందికి పంచిపెట్టు.

తల్లీతండ్రీ ఇద్దరూ ఉదయం లేచి ఆఫీస్‌లకి వెళ్ళిపోతే సరైన సంరక్షణ లేని పిల్లలెంతో మంది ఉన్నారు. కూర్చున్న చోటుకి నాలుగు డబ్బులు వస్తాయన్న ఆలోచనతో పెట్టే క్రెచ్‌లు పిల్లల సంరక్షణా భారాన్ని సమర్థవంతంగా తీసుకోవు. ముఖ్యంగా పిల్లలకి కావలసింది-టైమ్ ప్రకారం నేపీలు మార్చడం టైమ్ ప్రకారం బిస్కట్లూ పాలూ ఇవ్వడం కాదు. వాళ్ళని లాలించాలి. ప్రేమించాలి. వాళ్ళు చేసే చిన్న చిన్న పనులను గమనిస్తూ వాటిని మెచ్చుకోవాలి. వాళ్ళతో టైమ్ గడపాలి.

ఆ పని నువ్వు చేయగలవు. నాకా నమ్మకం ఉంది. అందుకే నీకు చెప్పకుండా అన్ని ఏర్పాట్లు చేశాను. రేపు పొద్దున్నే ఇద్దరు దంపతులు వాళ్ళ పిల్లల్ని వదిలివెళతారు. నీకు సహాయం చేయడానికి ఓ పన్నెండేళ్ళ పిల్ల ఉంటుంది. తను కూడా రేపట్నుంచి వస్తుంది..''

నోట మాట రానట్లు చూస్తూ ఉండిపోయింది సరోజిని. ఆమెకి చాలా సంభ్రమంగా అన్పించసాగింది. ఈ నిశ్శబ్దపు జీవితంలో మళ్ళీ చిన్నారుల కేరింతలా? మళ్ళీ ఈ వాకిట్లో వాళ్ళ తప్పటడుగులూ, ఆటపాటలూనా?

హృదయం ఆనందంతో ఉప్పొంగిపోయింది.

కృతజ్ఞతగా భర్తవైపు చూసింది.

భార్య చూపుల్లో ఆనందాన్ని గమనించి తృప్తిగా నవ్వాడు రఘుపతి.

''అయితే రేపట్నుంచి నువ్వు మళ్ళీ ఫుల్ బిజీ అయిపోతావన్నమాట. ఇక నేనింటికొస్తే మంచినీళ్ళు కూడా ఇవ్వడం మానేసి, ఏమండీ! ఇవాళ ఫలానా బుజ్జిగాడు మొదటి అడుగు వేశాడనో, లేదా ఫలానా చిట్టితల్లి మారాం చేయకుండా అన్నం తినేసిందనో రోజూ నాకు ఇవే రిపోర్టులు ఇస్తావేమో..కదూ!''

''మీరు మాత్రం ఏం తక్కువ? నన్నొదిలేసి-రాగానే మొదట వాళ్ళ గురించే అడుగుతారుగా..ఆరోజులు నేను మరిచిపోలేదు.''

హాయిగా నవ్వాడు రఘుపతి.

''మనం పిల్లల్ని బాగా చూస్కుంటాం అనే పేరు రావాలే కానీ బోల్డంతమంది వస్తారు మన దగ్గరికి..మన టైమంతా వారి ఆటపాటలతో, వారి సంరక్షణలో గడుపుదాం సరోజా! నీలో మాయని ఆ మాతృత్వపు మమకారంతో ప్రతి పిల్లకీ నువ్వు మరో తల్లివి కావాలి. తల్లిప్రేమ ఎల్లలు లేనిది. అది పంచే కొద్దీ పెరుగుతూనే ఉంటుంది. అందుకే ఆ ప్రేమని చిన్నారులందరికీ పంచు. అందులో ఎంత తృప్తి ఉందో నీకే తెలుస్తుంది.''

సరోజిని మురిపెంగా-ఆప్యాయంగా అక్కడున్న బొమ్మలని చేత్తో తడిమింది.

ఆమె మనసిప్పుడు కొత్త ఉత్సాహంతో ఉత్తేజంతో నిండింది.

★

**శివల పద్మ**